## బీఆర్ఎస్ కంప్యూటర్ అయితే సాఫ్ట్ వేర్‌లా

# తెలంగాణ జాగృతి

### జాగృతి ప్రస్థానంపై కవిత కితాబు...

**కెరటం న్యూస్, హైదరాబాద్ బ్యూరో**

తన వయసు 47 సంవత్సరాలని, తాను 20 ఏండ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని, తెలంగాణ ఉద్యమంలో పనిచేశానని కవిత చెప్పారు. బీఆర్ఎస్ కంప్యూటర్ అయితే సాఫ్ట్ వేర్‌లా తెలంగాణ జాగృతి పనిచేసిందని కవిత చెప్పారు. తెలంగాణ అస్తిత్వ పతాకలైన బతుకమ్మ, బోనాలను విశ్వవ్యాప్తం చేస్తూ మన సంస్కృతిని కాపాడుతున్న సంస్థగా పేరు తెచ్చుకుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తనదని చెప్పిన కవిత అబద్దాలు చెప్పేవాళ్లది ఇప్పుడు నడుస్తోందని, తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతున్నానని, ఇంతకు ఇంత అనుభవిస్తారంటూ శాపనార్థాలు పెట్టారు. సంతోష్ రావు భారీగా అవినీతికి పాల్పడ్డారని అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో రూ. 750 కోట్ల ఫారెస్ట్ ల్యాండ్ కాజేసే కుట్ర జరిగిందని, ఆయనకు బినామీగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, ఈ విషయాలన్నీ తనకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వాట్సాప్ ద్వారా చెప్పారని అన్నారు. సాధారణ కుటుంబానికి చెందిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. సంతోష్ రావు ధన దాహం ఉన్న మనిషని కవిత అన్నారు. ఎమ్మెల్సీ కవిత ఆరడుగుల బుల్లెట్ టార్గెట్ గా ట్రిగ్గర్ నొక్కారు. హరీశ్ రావు, సంతోష్ రావుతో జాగ్రత్త అంటూ తండ్రికి, అన్నకు చెప్పారు. పార్టీని కాపాడుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. మొత్తం వాళ్లే చేశారు నాన్నా.. అంటూ కవిత వారిరువురి మీదా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. రేపు కేటీఆర్కు ఇదే జరుగుతుంది.. కేసీఆర్కు ఇదే జరుగుతుంది. అని చెప్పుకొచ్చారు. 'హరీష్ రావుకు పాల వ్యాపారం ఉండేది. అధికారంలోకి రాగానే హాస్టళ్లకు పాలు సరఫరా చేశారని ఆరోపణలున్నాయి. రూ.లక్ష కోట్ల కుంభకోణం జరిగిందని రేవంత్ అంటారు..కానీ హరీష్రావు గురించి మాట్లాడరు.. కేసీఆర్ను మాత్రమే టార్గెట్ చేస్తారు. కేసీఆర్పై సీబీఐ విచారణ వచ్చిందంటే.. అందుకు కారణం హరీష్రవు, సంతోష్రవే.'అని అన్నారు. 'కేసీఆర్తో మొదటి నుంచి హరీష్రవు లేరు. టీడీపీ నుంచి బయటకు వచ్చే సమయంలో కూడా.. ఎందుకు ఈ నిర్ణయం అంటూ హరీష్రావు ప్రశ్నించారు. హరీ షావు ట్రబుల్ షూటర్ కాదు.. డబుల్ షూటర్. కేసీఆర్కు హరీష్రవు కట్టప్పలాగా అంటారు.. హరీష్ రావు ఒక దశలో తన పక్కన ఎమ్మెల్యేలను పెట్టుకోవాలని చూశారు. నా ప్రాణం పోయినా కేసీఆర్కు అన్యాయం జరగనివ్వను. నాపై ఇన్ని కుట్రలు, ఇన్ని అవమానా లు అవసరమా? ఎన్నో జన్మల పుణ్యముంటే కేసీఆ ర్కు కూతురిగా పుట్టా. కేసీఆర్ను, పార్టీని నేనెందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటా? అధికారంలో ఉన్నా.. లేకున్నా.. నేను ఒకేలా ఉన్నా. అధికారంలో ఉన్నా.. నన్ను ప్రతిపక్ష ఎంపీగానే చూశారు. ఆరడుగుల బు ల్లెట్టే నన్ను గాయపరిచింది. వీరివల్లే విజయశాంతి, మైనంపల్లి, ఈటల సహా ఎంతోమంది పార్టీని వీడారు.' అని కవిత అన్నారు.



**ఎమ్మెల్సీకి రాజీనామా**
**బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి కూడా..**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. స్పీకర్ ఫా ర్మాట్లో రిజైన్లెటర్ను మండలి చైర్మన్కు పంపించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ ప్రాథ మిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తు న్నట్లు ఆమె ప్రకటించారు. ఈమేరకు రిజైన్ లెటర్ తెలంగాణ భవన్ కు పంపిస్తానని తెలిపారు. కాగా.. నిన్న ఆమెను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా కవిత రాజీనామా చేయడంతో పూర్తిగా పార్టీకి దూరం కానున్నారు.



### రామన్నా.. ట్రబుల్ క్రియేటర్‌తో

# జాగ్రత్త..

## హరీష్‌పై కవిత సంచలన ఆరోపణలు

కెరటం న్యూస్, హైదరాబాద్ బ్యూరో

'రామన్నా జాగ్రత్త.. ఆయన ట్రబుల్ షూటర్ కాదు ట్రబుల్ క్రియేటర్' అని మాజీ మంత్రి హరీష్‌రావును ఉద్దేశించి ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ తనపై సస్పెన్షన్ వేటు వేసిన తరువాత మొదటి సారిగా కవిత బుధవారం జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 'నేను కేసీఆర్ బిడ్డను.. రక్త సంబంధాలు ఎక్క డికి పోవు.. నాపై జరిగిన కుట్ర కేటీఆర్ పై, కేసీఆర్ పై జరుగుతుంది' అని అన్నారు. పార్టీని హస్తగతం చేసుకోవాలని కొందరు చూస్తున్నారంటూ పరోక్షంగా హరీవ్‌ను ఉద్దేశించి అన్నారు. కుట్రలు చేయడం హరీశ్ నైజమని అన్నారు. 2018లో 27 మంది ఎమ్మెల్యేలకు హరీవ్‌రావు ఫండింగ్ ఇచ్చారని, పార్టీ ఏమన్నా కిందిమీదైతదేమోనని పెద్ద ప్లాన్ చేసుకున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఆ డబ్బులన్నీ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి సొమ్మేనని కవిత అన్నారు. బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చెయ్యడం దారుణమనీ, తన భవిష్యత్తును ఇంకా నిర్ణయించు కోలేదనీ, తాను మాత్రం ఏ పార్టీలో చేరబోనని తెలిపారు. లిక్కర్ అక్రమ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత తాను ప్రజాక్షేత్రంలో ఉంటున్నానని చెప్పారు. గులాబీ కండువా కప్పుకొని 47 అసెంబ్లీ సెగ్మెంట్లలో తిరిగానని అన్నారు. తాను పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు ఎక్కడ పాల్పడ్డానో పార్టీ పెద్దలు చెప్పాలని అన్నారు. తాను సామాజిక తెలంగాణ కోసం మాట్లాడితే కవిత పార్టీ పెడుతారని ప్రచారం చేశారని అన్నారు. సామాజిక తెలంగాణ.. బీఆర్ఎస్ పార్టీకీ వద్దా? అని కవిత ప్రశ్నించారు. హరీశ్ రావు అవినీతి కారణంగానే కేసీఆర్ పై సీబీఐ కేసు దాకా వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీశ్ రావు, సంతోష్ రావును పక్కన పెడితేనే పార్టీ బాగుపడుతుందన్నారు.

### కాళేశ్వరం అవినీతి పాపం

# వారిద్దరిదే..

## హరీష్, సంతోష్ పై కవిత సంచలనం



కెరటం న్యూస్, హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం అవినీతిలో హరీశ్, సంతోష్ పాత్ర ఉందనీ, మొత్తం మీద కేసీఆర్‌పైనా, బీఆర్ఎస్‌పైనా పెద్ద కుట్ర జరుగుతోందనీ, దీనంతటికీ హరీష్‌రావు, సంతోష్ రావు కారణమని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. రామన్నా జాగ్రత్త అంటూ కేటీఆర్‌కు ఆమె సూచించారు. తనపై సస్పెన్షన్ వేటు వేసిన తరువాత మొదటి సారిగా కవిత బుధవారం జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బీఆర్ఎస్ నుండి తనను వివరణ అడగకుండా ఉరితీశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. హరీశ్ రావు సీఎం.రేవంత్ రెడ్డితో విమానంలో ప్రయాణం చేసినప్పుడే ఇద్దరి మధ్య అవగాహన కుదిరిందని అన్నారు. హరీశ్ రావు రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిలో హరీశ్ రావు, సంతోష్ రావు పాత్ర ఉందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌ను తప్పుబడుతున్నారు కానీ హరీశ్ రావును తప్పు బట్టడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్ రావేనని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండో అభ్యర్థిని పెట్టాలని హరీష్ రావు బీజేపీతో మాట్లాడారని అన్నారు. హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదని ట్రబుల్ క్రియేటర్ అని అన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ ను ఓడించేందుకు 2009లోనే హరీశ్ డబ్బులు పంచారని ఆరోపించారు. హరీశ్‌రావుకు హిడెన్ ఎజెండా ఉందని అన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ఓటమికి హరీశ్ రావే కారణమని అన్నారు. ఈటల రాజేందర్ ను గెలిపించేందుకు తన ప్రయత్నాలన్నీ చేశారని అన్నారు. చివరకు కేసీఆర్ పోటీ చేసిన గజ్వేల్ లోనూ కుట్రలు చేశారని అన్నారు. ఆయన నక్కజిత్తుల వేషాలు కేసీఆర్ గమనించాలని కవిత విజ్ఞప్తి చేశారు. నేరెళ్ల దళితుల ఘటనకు పూర్తి బాధ్యుడు సంతోష్ రావు అని.. కానీ కేటీఆర్ బద్నాం అయ్యారని అన్నారు.